సంధ్యాకాంతుల రంగులు లత మొహాన పడి మారుతున్నాయి! కిటికీలో నుండి తదేకంగా బయటకు చూస్తోంది. అంతగా ఆమె చూస్తున్న దృశ్యం ఏమిటాఅని ఆమె వెనగ్గా వెళ్లి నుంచున్నాడు సురేష్.

# జీవితమా-నటనా

## ఆనందమోహన్

జనం హడావుడిగా వున్నారు. కార్లు పరిగెడుతున్నాయి. అంతే. అంతకన్నా అతనికి ఏమీ కనపడలేదు. కొంచెం ప్రక్కగా జరిగి ఆమె కనులవైపు చూసి, ఆమె ఎటువైపుచూస్తున్నదో అటుచూసాడు. అక్కడో దృశ్యం కనపడింది, కాని అతడు దానికంత ప్రాముఖ్యత నివ్వలేదు. నెమ్మదిగా పిలిచాడు "లతా!"—అని.

ఎప్పటినుండో బయటకు చూస్తున్నలత ఉలిక్కిపడి, అతనివైపుచూసి చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో, ఆకళ్లలో ఏదో కొట్టొచ్చినట్లు వెలితి కనపడుతోంది సురేష్‌కి.

"ఎంతసేపయింది వచ్చి"—తిన్నగా టేబుల్ దగ్గరగా వెళ్లి పుస్తకాలు సర్దసాగింది లత.

"ఇప్పుడే కాని ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్—" సురేష్.

తలతిప్పి అతని వంకచూసింది లత.

"ఆలోచించడంలేదు...చూస్తున్నాను—" లత.

"ఏమిటి"—చిరునవ్వు.

చెప్పబోయింది. కానీ ఆగిపోయింది. విసురుగా వెనక్కి తిరుగుతు.

"ఎందుకులే బావా...! చెపుతే నవ్వుతారు"-అంది. అతడు తల త్రిప్పి కిటికీలోనుండి బయటకు చూసాడు. ఏంకనపడలేదు. ఇంక అతడు ఆ విషయాన్ని అంతగా పట్టించుకోదలుచుకోలేదు.

"సరేగాని... ఇలారా చూస్తాను"— చేతిలోని స్టెతస్కోప్‌ను మెడలో పెట్టుకుంటూ అన్నాడు. సురేష్. వచ్చి అతడి ఎదురుగ కూర్చుంది. పరీక్ష చేస్తున్నంతసేపూ అతడి ముఖం గంభీరంగా ఉంది. చివరకు నిట్టూర్చి వెళ్లి కుర్చీలో కూర్చుని, చేతిరుమాలతో నుదురు తుడుచుకున్నాడు.

"ఏం తెలిసింది. బావా" చిరునవ్వుతో అడిగింది లత.

ఆమెవైపు చూసాడు సురేష్ "నీకు తెలియంది" అని నవ్వాడు. "చెప్పు"లత "ఏమిటంతగా నీవు చూస్తున్న దృశ్యం"— ఆమె కళ్లలోకి లోతుగా చూస్తూ అన్నాడుసురేష్. చూపు తప్పించుకుంది లత.

"ఉండు బావా! కాఫీ తెస్తాను"—అంటూ వెళ్లింది లత.

అతడు లేచి కిటికీ దగ్గరగ వెళ్లి నుంచున్నాడు.

ఎందుకంత కొత్తగా ఉంది లత ఈ రోజు. ఎందుకామె కళ్లల్లో కొట్టొచ్చినట్టు అంత దైన్యం కనపడుతోంది. ఒకవేళ ఆమె భవిష్యత్ గురించి ఆమెకు తెలియలేదు కదా! బాధపడసాగాడు సురేష్.

"ఏం బావా అలా బిగుసుకుపోయావ్"—హటాత్తుగా లత పలకరించడంతో తొందరగా తన బాధ మార్చుకోవలసి వచ్చింది సురేష్‌కి. ఆమె అందించిన కాఫీ కప్పును అందుకున్నాడు. ఆమె వెళ్లి ఒళ్లో దిండు పెట్టుకుని మంచంమీద కూర్చుంది లత. అతడు టేబుల్ అంచునే కూర్చున్నాడు. ఆమె అతడివైపే చూస్తోంది. అది అతడికి కొత్తకాదు. ఇందాక లత చూస్తున్న దృశ్యం ఏమిటా ? అని అతడు ఆలోచిస్తున్నాడు. ఆమె మనసు ఏమాత్రం అతనికి తెలిసినా, ఆమె చూస్తున్న దృశ్యం ఇట్టే అర్థం అయిపోయేది.

"దాని ద్వారా గుండెల 'దడ' తెలుసుకున్నావ్, అలాగే గుండెలలోని గుబులును బయటకు వెల్లడించే సాధనం ఉందా"—రెండు అరచేతులలో ఉన్న ఆమె ముఖం వికసించిన పద్మంలాగ ఉంది.

"ఉంది"—ఖాళీ అయిన కప్పుని టేబుల్ మీద పెట్టాడు. "

"ఏమిటి ?"—అడిగింది.

"కవిత్వం"—కొంచెం నవ్వాడు. పెదాలకంటిన కాఫీని తుడుచుకుంటూ కాసేపు మౌనంగా ఉన్నలత:

"అది వ్రాయడం చేత కాకపోతే"—అనింది.

"మనసు విప్పి సూటిగా చెప్పేయడమే"—కుర్చీలో కూర్చుని వెనక్కివాలాడు. విరక్తిగా నవ్వింది లత.

"కష్టం, చాలాకష్టం బావా. మాటల కందని భావాలు మనసులో ఉంటాయి"—కనులెత్తి ఆమెవైపు చూసాడు సురేష్. ఆమె ఎటో శూన్యంలోకి చూస్తోంది.

"ఈరోజు ఏ నవల చదివావ్"—సురేష్.

"ఏం"—ప్రసంగం మార్చిన అతనివైపు వింతగా చూసింది.

"ఉహూ.... ఏం లేదు. మాటలు బరువుగా వస్తుంటె"

ఎల్పుగా నవ్వింది లత— "నిజమే ఒక నవల చదువుతే.... ఆనవల నీడలు, అందులోని పాత్రల వ్యాయులు మన మనసులో మెదులుతాయి, కానీ నా మనసులో ఇప్పుడేవి లేవు."

"అంటే"-కనుబొమ్మలెత్తి ఆమెవైపు చూసాడు సురేష్.

"ఏమీ . . . నవల చదవలేదని"—లత.

కాసేపు మౌనంగా ఉన్నారిద్దరు. సురేష్ లేచి ఆమె దగ్గరగా వెళ్లాడు.

"మనిషి జీవిత సమరంలో నిలవడానికి ముఖ్యమయింది ఏమిటిబావా"—జరిగింది, అతనికి చోటివ్వడానికి. కానీ అతడు కూర్చోలేదు. ఆమె కూర్చోమని చెప్పలేదు.

"విశ్వాసం"—అన్నాడు సురేష్.

"అది ఎలా వస్తుంది"—మునిపంటితో చేతిగోరును కొరుక్కుంటూ అడిగిందిలత. జవాబుకు కాసేపు ఆలోచించవలసి వచ్చింది సురేష్.

"జీవితంలో మనం సాధించిన విజయాలవలన, మనకి ఏర్పడిన స్నేహితులవలన, మనపై ఇతరులు చూపెట్టే ఆకర్షణవలన."—

"నీకు ఉందా బావా ఆ విశ్వాసం"—అతడివైపు చూసింది. లత. చిన్నగా నవ్వాడు సురేష్.

"ఉంది. ఉంది కాబట్టే ఈ రోజు డాక్టర్‌ని కాగలిగాను."—అతడి మాటలలో కొంచెం గర్వం కదిలింది. ఆమె మనసు ఒక్కసారిగా బాధతో నిండిపోయింది. అవును నాకే ఆప్యాయతకు కరువేమిటి అనుకుంది లోపల.

"నిజం చెప్పు లతా.... ఎందుకంత బాధగా ఉన్నావ్ ఈ రోజు"—అతడు అంత దగ్గరగా వచ్చి, మెత్తగా అడుగుతుంటే అంతవరకు ఒంటరిగా తనలో తను పడుతున్న బాధ, తన మనసులో కరుడుగట్టిన బాధ కరిగి ప్రవహింపబోయింది. కానీ బలవంతాన అవుకుంది. అందుకేనేమో ఆమె మొఖం కందింది. ఒంగుని ఆమె మొఖంలోకి పరీక్షగా చూసాడు.

"నేను వస్తా"—అని, అతడు బయటకు వెళ్లిపోయాడు.

"ఏం బాబు ఎలా ఉంది ?"—మామయ్యగారి పలకరింపుతో తలవంచుకుపోతున్న అతడు తలెత్తి.

"బాగానే ఉంది మామయ్యా !... ....'—ఇంకా ఏదో అనబోయి ఆగిపోయాడు సురేష్. అది గ్రహించిన ఆయన.

"ఏం బాబు...ఏమిటి నీ సందేహం ? అడుగు"—ఆప్యాయతగా అన్నారు.

"అట్టే ఏమికాదు....మామయ్యా...ఒక్క విషయం తన గురించి, తన భవిష్యత్ గురించి లతకు తెలియడానికి అవకాశం ఉందా ?"— ఆయన కళ్లలోకి చూస్తూ అన్నాడు సురేష్.

"లేదు...లేదు...ఏం....బాబు....అలా అడిగావ్?" ఆయన కళ్లు భయంతో పెద్దవయినాయి.

"భయపడకండి మామయ్య ... ఆ అవకాశం రాకుండా జాగ్రత్తగా ఉండండి అంతే"—అని ఒకడుగు ముందుకువేసి...ఆగి ఆయనవైపు చూసినవ్వి

"స్టెతస్కోప్ మర్చిపోయాను మామయ్యా"—అని లోపలికి వెళ్లాడు. స్టెతస్కోపును అందుకొని లతవైపుచూసాడు. అటువైపు మొఖం తిప్పుకొని పడుకొని ఉంది. పరీక్షగా చూస్తేగాని తెలియదు. ఆమె భుజాలు ఎగిరెగిరి పడటం. అతడి భ్రుకుటి ముడిపడింది. ఆమె సంగతి అతనికి ఆశ్చర్యంగా ఉంది. ఆమె సంగతి ఏమిటో తెలుసుకోవాలని అతడు దృఢంగా అనుకున్నాడు.

"లతా"—ఉలిక్కిపడి అతనివైపు తల తిప్పింది లత. ఏడ్వడంవలన కళ్ళు ఎర్రపడినాయి. నవ్వు ముఖంలో కనపడిన బావని చూడగానే తత్తరపడింది. పైట కొంగుతో కండ్లు తుడుచుకుంది. లేచి కూచుంటూ,

"ఏం బావా ?! మళ్ళీ వచ్చావ్ ?"—

అతను నెమ్మదిగా ఆమె దగ్గరకు వెళ్ళాడు. భుజాలమీద చేతులువేసి,

"నిజం చెప్పు ! ఏమిటి నీ బాధ ?" అడిగాడు

తలదించుకుంది లత.

"నిజం చెప్పు....చెప్పులతా....ఏమిటి నీ బాధ ? ఎందుకీరోజు ఇంత వేలగా వున్నావ్ ?"

లత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"చూడులతా ! పుట్టిన ప్రతి మనిషికి బాధ లుంటాయి. కాదనను, కానీ అవి తీర్చుకోవటం లోనే మనిషి యొక్క గొప్పదనం బయటపడు తుంది.....చెప్పులతా. ఇందాక నువ్వంతగా చూసిన దృశ్యమేమిటి ?"

అతనిమాటకు ఆమె తలెత్తి కిటికీలోనుండి బయటకు చూసింది. మరుక్షణం ఆమె పలుపటి పెదాలమీద చిరునవ్వు మెరిసింది.

"బావా ! మనిషి జీవిత సమరంలో నిలవటానికి విశ్వాసంకన్నా ఆప్యాయత కావాలి కదా ?"

అవునన్నట్లు తలూపాడు.

"మనిషికి ఆప్యాయతనేదిగుండెలలోనుండి పొంగుకు రావాలిగానీ పనిగట్టుకొని కృత్రిమంగా చూపేదికాదు కదా ?"— అతని భృకుటి ముడిపడింది. సురేష్‌కి ఆమె స్థితి కొంచెం కొంచెం అర్థమవుతుంది.

"చెప్తాను బావా ! నీకే చెప్తాను. ఇన్నాళ్ళు నా గుండెలో గమ్యం తెలియక స్వేచ్ఛగా విహరిస్తున్న

# పెద్ద కథ

ఆలోచనకు కళ్ళెంవేసే రోజు ఈ రోజుగా చేసు కుంటాను, మాటలకందని భావాలను నీకు అర్థ మయ్యేటట్లు చెప్పకపోయినా, నా స్థితి నీ కర్థమయ్యే టట్లు చెప్పగలను.


ఇందాక నేను చూస్తున్నది బహుశా నీవు చూసే వుంటావు కానీ దానికంత ప్రాముఖ్యత యిచ్చి వుండవు అటు చూడు బావా ! చెత్తకుండీ ప్రక్కన కుక్క తన పిల్లని నాకుతున్న దృశ్యం. అదే నేను చూస్తున్నది.

నిజంగా బ్రతకాలంటే బాధల్లోవున్న మన మనసు తియ్యటి వూహలతోనిండాలంటే ఆప్యాయత సంఘ టనలే మనం నెమరు వేసుకోవాలి.

నాకు నన్ను ప్రేమించే తల్లిదండ్రులున్నారు. అభిమానించే నీవున్నావు. ఆశలు తీర్చే డబ్బుంది. అందరూ నా క్షేమంకోరతారు. కానీ....కానీ... బావా! ఏదో వెలితి అందరిలోను నాకు కనపడుతున్నది. ఆఖ రకు నీవు కూడా నాతో అంటీఅంటనట్లు మాట్లాడ తావు.మీరందరూ నాతో ఆప్యాయంగా మసలటంలేదు. మీ అందరిలో తెచ్చిపెట్టుకున్న ఆదరణ కనపడు తున్నది. బావా !...మీరందరూ నాతో, నా జీవితంతో ఆటలాడుతున్నారు. ఏదో రహస్యాన్ని నాకు తెల్పకుండా దాస్తున్నారు. మొత్తానికి ఏదో వుంది. నానుండి మీరు దాన్ని దాచలేరు.

చూడు బావా ! నేను చిన్నపిల్లనుకావు. నాకూ వ్యక్తిత్వం, లోకజ్ఞానం వుంది. చూడుబావా ! కృత్రిమమైన ఆప్యాయతకు అలాగ పొంగుకు వచ్చే ఆప్యాయతకు భేదంవుంది. అది తెలుసుకునే పరిజ్ఞానం నాకుంది.

బావా ! మీరంతా నాతో ఎందుకిలా వుంటునారో



నాకర్థం కావటంలేదు. నాకు తెలియదు. అయినా తెలిసికోవాలని నాకులేదు. కానీ...నిన్నుఒక్క టిమటుకు, నిన్ను చేతులెత్తి ప్రార్థిస్తున్నాను. కనీసం నీవైనా ... నాతో చనువుగా వుండు. మనసు విప్పి మాట్లాడు. అంధకారం అలుముకున్న నా అంతరంగాలకు వెలుగును ప్రసాదించు"

* * *

"ఇంతకీ నిజంగా లత అన్నట్లు ఏమైనా రహస్యం వుందా ?" అడిగాడు సురేష్ స్నేహితుడు మను.

ఇంతవరకు మాట్లాడటంవలన కాసేపు మాట్లాడలేకపోయాడు, సురేష్.

తలెత్తి ఆకాశం వంక చూసాడు. తిరిగి తలదించుకొని,

"ఉందిరా."

"ఏమిటి ?"

"లత ఇంకా ఒకటి, రెండు సంవత్సరాలకంటె ఎక్కువ కాలం బ్రతకదు" అతని గొంతు జీర వోయింది.

"నిజమా"

"అవును" బరువుగా అన్నాడు సురేష్.

కాసేపు మవునంగా ఉండిపోయారిద్దరూ.

"రోజూ లత ముఖాన్ని చూడలేకపోతున్నా బ్రదర్." కుర్చీలో జారగిలపడ్డాడు సురేష్.

ఇద్దరూ సుమారు పావుగంట సేపు మాట్లాడలేకపోయారు.

"మనూ ఈ విషయంలో నీ సలహా ఏమిటి ?" —అతని వంక చూసాడు సురేష్. చదువుతున్న పేపర్ని మడచి టేబుల్ మీద పడేసాడు. కళ్ల జోడును సర్దుకుని ఒకసారి వళ్ళు విరుచుకొని,

"సలహా విని వూరుకోవటమేనా ? . . . ఆచరించడం . . ?"

"లేదు మనూ. ఆమె ఆనందం కోసం నేనే మైనా చేస్తాము. కానీ . . "

## జీవితమూ — నటనా

"నాకు తెలుసు. ఆమెను ముడిపెట్టుకొని నీ జీవితాన్ని అంధకారం చేసికోలేవు. అంతేనా ?—"

తప్పుచేసినవాడిలాగ తలవంచుకున్నాడుసురేష్.

"ఎందుకు బ్రదర్. అలా తలవంచుకుంటావ్ ? నీ జీవితం నీవు బాగుచేసుకుంటే. దాన్ని స్వార్థం అనరు. ఒక విధంగా నీవు చాలా గొప్పవాడివి. ఎందుకో తెలుసా ? క్షణికమైన త్యాగబుద్ధితో ఆమెను వివాహం చేసుకుంటే భవిష్యత్ ఎంత అధఃపాతానికి జారుతుందో దూరదృష్టితో ఆలోచించి నిన్ను నీవు నిగ్రహించుకొన్నావు. రియల్లీ అయ్ అప్రిషియేట్ యు."

"థాంక్స్ ! నీ వొక్కడివే నన్ను సరిగ్గా అర్థం చేసుకున్నావు !" నెమ్మదిగా అన్నాడు సురేష్.

"ఆల్ రైట్ ! జరిగింది జరిగిపోయింది. యు డోన్ట్ వర్రీ ఎబవుట్ పాస్ట్. ఇందులో నీకు సలహా యివ్వదలుచుకున్నాను".

"ఏమిటి ?"

చెప్పానన్నట్లు తలూపి సిగరెట్టు వెలిగించాడు, మను. వదిలిన పొగ పైపైకి పోతున్నది. దాని వంకే చూస్తున్నారిద్దరూ.

"సురేష్ ! విషయం చెప్తున్నప్పుడు కంగారు పడకు. పూర్తిగా విని నిర్మలమైన మనసుతో అర్థం చేసుకో." — ఆగాడు మను. ఆగలేక పోయాడు సురేష్.

"చెప్పు" కుర్చీలో ఉత్సాహంగా ముందుకు వంగాడు.

"లతను ప్రేమించు . . . "

"వాట్ !" కోపంగా అన్నాడు సురేష్.

"లెట్ మి టెల్ సురేష్. ఐమీన్ . . లతను ప్రేమించినట్లు నటించు."

"వాట్ ! ?"

"ఆమె మనసుకు ఆనందాన్ని కలిగించు. ఇంత వరకు ఆమెలో అలుముకున్న భావాలను ద్రోలు. మనసు విప్పి ఆమెతో స్వేచ్ఛగా మాట్లాడు. నీది నటనని ఆమెకు తెలియకూడదు."

"మరీ. మరీ . . . "

"నాకు తెలుసు నీ సందేహం. ఆమె పెండ్లి చేసుకోమంటుందనేగా. అది కొన్ని సంవత్సరాల వరకు నెట్టుకురావటం నీ చాకచక్యం మీద ఆధారపడి ఉంది".

"అంటె నీ ఉద్దేశ్యం . . ?"

"ఇంకా అర్థం కాలేదా ? అన్నీ నోటితోనే చెప్పాలా ? ఆమె ఎలాగో ఒకటి రెండు సంవత్సరాల కంటే ఎక్కువ బ్రతకదు కదా. కనీసం ఈ తృప్తితోనైనా ఆమె మరణిస్తుంది."

"మనూ !" కుర్చీలోంచి లేచాడు సురేష్. తిరిగి అతడే,

"ఆమె జీవితంతో ఆటలాడుకోవడం మనసున్న మనిషి చేసే పనికాదు." —

"పొరపడుతున్నావు సురేష్. కేవలం ఆమె సంతృప్తికోసం మనం నటిస్తున్నాం. అదామె జీవితంతో ఆడుకోవటంకాదు. నిర్జీవంగా జీవిస్తున్న ఆమెకు ఆనందాన్ని, ఆత్మతృప్తిని పంచటం అవుతుంది." మను.

"మనూ ! నేను . . . నేను . . . అలా నటించగలనా ?" సురేష్.

"అది నీ మనసులో ఆమెను ఎంతగా సంతోష పెట్టాలని ఉందో దానిమీద ఆధారపడి ఉంది." మను.


నీర్సంగా తిరిగి కుర్చీలో కూలబడిపోయాడు సురేష్.

తలవంచుకున్న అతడు తలెత్తి మనువైపు అనుమానంగా చూస్తూ,

"మరి . . . నీ చెల్లి విషయం . . ? . . తను . . . నన్ను అపార్థం చేసుకోదుకదా ? !"

"అదికూడా నే చెప్తాగా ! . . . వస్తా ! . ."

## శత్రుఘ్న సిన్హాను పోలిన రవికుమార్!



మనిషిని పోలిన మనిషి వుండకూడదా? ఎందుకు కూడదు అన్న సమాధానాన్ని యిస్తున్నాడు శత్రుఘ్న సిన్హాను పోలిన యీ రవికుమార్.

ఇతడి జన్మస్థలం అంగలకుదురు. తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాలలో బి. ఏ. దాకా చదివాడు. అప్పుడే "భజంత్రీలు, చివరకు మిగిలింది" నాటకాలలో పాల్గొన్నాడు. డిగ్రీపుచ్చుకోకుండానే, పూనా ఫిలిం ఇన్స్టిట్యూట్లో చేరడం, అక్కడయాక్టింగులో డిప్లొమా పొందడం జరిగింది.

శిక్షణకాలంలో శత్రుఘ్నసిన్హా, ధర్మేంద్ర లాంటి పెద్ద నటులు యీ రవికుమార్ని మెచ్చుకునే వారట. అక్కడున్నప్పుడు డ్యాన్సింగు, ఫైటింగు, స్విమ్మింగ్, హార్స్ రైడింగు నేర్చుకున్నాడట.

ఇంటగెలిచి రచ్చగెలవాలి అన్న సిద్ధాంతం ప్రకారం హిందీలో రెండు మూడు అవకాశాలు వచ్చినా, వాటిని కాదని తెలుగులో నటించే ప్రయత్నంలో నిమగ్నుడై యున్నాడు.

ఇతడికి ఫణిమాధవీకంబైన్స్ నిర్మాతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావుగార్లు "దొరబాబు"లో నాలుగు సీన్లున్న విలన్ వేషాన్ని యివ్వడం జరిగింది. ఆ వేషాన్ని బాగా చేశాడు అని దర్శకుడు తాతినేని రామారావు యోగ్యతా పత్రం యివ్వడం జరిగింది. నటసామ్రాట్ ఆశీస్సులు రవికుమార్కి లభించాయి.

ఇప్పుడు రవికుమార్కి విలన్ వేషాలు యివ్వడానికి యీ క్రిందివారు వాగ్దానం చేసినట్లుచెప్పాడు.

ఆత్మూతాఫిలింస్ బాలయ్య, ప్రతాప్ఆర్ట్సు రాఘవ, అన్నపూర్ణాసినీ ఎంటర్ప్రైసెస్ క్రాంతికుమార్, రాజ్యంపిక్చర్స్ శ్రీధరరావు, చందమామా ఫిలింస్ భాస్కర్ అతడిచ్చిన లిస్టులో ముఖ్యులు.

రవికుమార్ని చూస్తే, శత్రుకి స్వయానా తమ్ముడా అనిపిస్తుంది. ఒక పేజీ డైలాగు నిచ్చి చదవమన్నాను. డెలివరీ మూవ్మెంటుచక్కగా వుంది. అనిపించింది. ఇతడి ఎత్తు అయిదడుగులా, తొమ్మిది అంగుళాలు. ఛాతి 38 అంగుళాలు.

— శ్రీనివాస్

"అరె . . అరేయ్ ! . . . నా సమస్య నాకు
తేసి . . నీవు వెళ్లిపోవటం . . ."

మసు నవ్వి, "బాగుందే ! ఇందాక సలహా అడి
ు. ఇప్పుడు సమస్యంటున్నావు. చూడు బ్రదర్.
తంలో స్నేహితులు కేవలము నీమీద నీకు
్వాసాన్ని కలిగించటానికే. ఏ సమస్యనైనా
అంతటు నీవు తీర్చుకొనే . . వ్యక్తిత్వాన్ని
గి ఉండాలి. అది ఎప్పటికయినా మంచిది.
కైై." అక్కడినుండి వెళ్లిపోయాడు.

అతడు వెళ్లిన వైపే చూస్తుండిపోయాడు
రేష్. చాలాసేపు అలాగే కూర్చుండిపోయాడు.
ోచనలతో అతని బుర్ర వేడెక్కుతోంది.
తంలేని సంఘర్షణ అతని మదిలో రేగింది.
రకు ఒక నిట్టూర్పు విడిచాడు.

* * *

"గుడ్ ఈవినింగ్ —" ఏదో నవల చదువు
న్న లత తలెత్తింది. మరుక్షణం సిగ్గుతో
దించుకుంటూ.

"రా ! బావా ! — " అంది. చదువు
న్న పుస్తకాన్ని మడిచి మంచం మీద పడేసింది.

"ఈ రోజు నా పుట్టిన రోజు లతా"—
ుక్కున అతనివైపు తల ఎత్తి చూసింది లత.
ుమే అతనినుండి తెలియనది ఏదో వింత కాంతి
ళిస్తోంది.

"విష్ యూ హేపీ బర్త్ డే"— తలవంచుకుని
ంది లత.

"అలా అంటే సరిపోదు. ఈ రోజు నేను
్పినట్లు వినాలి"— నవ్వుతూ అన్నాడు సురేష్.
సేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

"నీవు నా మీద ఎప్పుడూ పెత్తనం చెలా
ంచలేదు కాని, నేను కాదనేదాన్ని కాను"—
్పింది లత. ఆ నవ్వులో ఈ రోజు జీవం
పడింది సురేష్‌కి.

"సరే తయారవ్వు"— అన్నాడు.

"ఎక్కడికి"—

"అదిగో . . . అవన్నీ నీకనవసరం . . . నేను
మ్మన్నాను. రా "— సురేష్ మాటలకి ఆశ్చర్య
ోయింది లత. కొత్తగా ఉంది సురేష్ ప్రవర్తన.
రిశీలనగా అతని ముఖం వంక చూసింది. మనసు
ోని భావాలను బయటకు చూపకుండ,
ందు కుండలా తొణకటం లేదు. లేచి తయారయి
చ్చింది.

"పద"— తలెత్తి చూశాడు సురేష్. ఆశ్చర్య
ోయాడు. ఎప్పుడూ ఆమెను సామాన్యంగా
ాదా చీరలోనే చూసాడు కాని, అలంకరణలో అలా
ూడ లేదు. చాలా అందంగా ఉంది. లేచి
యిద్దరు బయటకు వెళ్ళారు.

"వస్తున్నాగా ఎక్కడికో చెప్పకూడదా"—లత

"చెప్తాను. సినిమాకి"—సురేష్.

సినిమా జరుగుతున్నంత సేపు ఆమె ముఖం
వైపు పరీక్షగా చూస్తూనే ఉన్నాడు సురేష్.
మధ్య మధ్యలో ఆమె మనసులో దడగా ఉన్నా,
ఒకటి రెండు సార్లు . . . ఆమె చేతిని తన చేతి
లోనికి తీసుకుని ప్రేమగా నిమిరాడు సురేష్.

## జీవితమూ — నటనా

సినిమా అయిపోయిన తరువాత యిద్దరు నెమ్మదిగా నడక ప్రారంభించారు.

"ఎలా ఉంది సినిమా"— సురేష్.

"బాగానే ఉంది"— లత.

ఆమె వైపు తిరిగి . . . "ఏం ? ఈ రోజు ఇలా ఉన్నావ్"— సురేష్

చిన్నగానవ్విన లత "సంతోషం ఎక్కువై"—

"నిజంగా ?"— అతడు ఉత్సాహంగా అన్నాడు.

"నిజం"— లత

కాసేపు మౌనంగా నడిచారు యిద్దరు.

"ఎందుకో"— ప్రశ్నించాడు సురేష్.

తలను పూర్తిగా వంచేసింది లత. అడుగులు తడబడు తున్నాయి. గుండె బరువయింది.

"ఇన్ని రోజులు నీతోకలసి ఉన్నాను. ఏనాడయినా నీవు చెప్పావా నీ మనసులో అభిప్రాయం"—సురేష్.

"దేన్ని గురించి" —లత.

"తెలియనట్లు అడగకు" —సురేష్.

"సు...రే...ష్"—అతడికి దగ్గరగావచ్చింది.

కొత్త సీరియల్

... రెండు పువ్వులు

31–5–'74

సంచిక నుంచీ ప్రారంభం!

"ఊ"—ఆమెకు మరింత దగ్గరగా జరిగి చేతుల చేయి కలిపాడు — సురేష్

ఇంటికి వచ్చిన లత పరిగెత్తుకుంటూ వచ్చి మంచం మీదపడి ఆనందం పట్టలేక దిండును గట్టిగా కావలించుకుంది.

* * *

కొన్ని నెలలు గడిచాయి. లత ప్రపంచం సురేష్. ఆమెకళ్ళలో కొట్టొచ్చినట్లు ఆకర్షణ కనబడు తోంది. యింట్లో చలాకీగా తిరుగు తున్న లతను చూస్తుంటే ఆ తల్లి, తండ్రులకు ఆనందంపొంగి, భవిష్యత్ జ్ఞాపకం రావడంతో అది చప్పగాచల్లారి పోతుంది.

పూర్వం తరచూ నవలలు చదివే లత యిప్పుడు వాటిని అంటనే అంటడం లేదు. ప్రతిరోజూ ఆమె ఆలోచించేది సురేష్‌గురించి. రోజు ఆమె కన్నులు ఎదురుచూసేది సురేష్‌కోసమే. సురేష్ సహచర్యంలో ఉన్నంతసేపే ఆమెకులోకం. అతడి పలుకులలోనే ఆమె వెన్నెల జల్లుల హాయిదనం. బహుశః అతడు వచ్చే సమయం అయిందనుకుంట రెడీగా వసారాలో నుంచుని ఉందిలత.

గేటు తెరచుకుని అతడు లోపలకి ప్రవేశిం చడం చూసిన లత మొఖం సూర్యుని కిరణాలుతాకిన పద్మంలాగ వికసించింది. ఎదురుగా వెళ్ళి అతని చేతులు పట్టుకుని గదిలోకి తీసుకెళ్ళింది.

"కూర్చో"—అన్నాడు సురేష్.

"ఎందుకు "—అల్లరిగా అనింది లత.

"చూడాలి"-అన్నాడు స్టెతస్కోప్‌నుచూపెడుతు.

"ఏం? ఎందుకు.....నాకిపుడేంజరిగిందని" —లత

"నీ గుండెలలో ఏముందో తెలుసుకోడానికి" — నవ్వుతూ అన్నాడు సురేష్.

"నీకు తెలియనిది ఏమున్నాయి" —కొంచెం సిగ్గు, కొంచెం కొంటెదనం కలిసినాయి ఆమె మాట లలో.

"చూడ కూడదా" —జాలిగా అన్నాడు సురేష్. ఎలా అయినా ఆమెను టెస్ట్ చేయాలి.

"చూడ కూడదని . . . నేనన్లేదే... ఈ శరీ రంపై, నాపై నీకేనాడో అధికారం ఉంది... చూసుకో" —అతడి ముందుకు వచ్చికూర్చుంది లత

"వెరీ...గుడ్ అలా వుండాలి" —ఆమెను టెస్ట్ చేయడం ప్రారంభించాడు సురేష్. మధ్యలో కావా అని మాట్లాడింది లత.

"యిదిగో....నీవిలా అల్లరి చేస్తే . . ."ఆగి పోయాడు సురేష్.

"చేస్తే" —కొంటెగా అడిగింది లత.

"యిదిగో...నీవిలా మాట్లాడితే నాకు పని పడదు" —కోపంగా అన్నాడు సురేష్. అతడుకోపంలో ఎంతఅందంగా ఉన్నాడో....చూస్తూ...మౌనంగా వుండిపోయింది లత. అయిపోయిన తరువాత.

"ఏం ఏమయినా ఉన్నాయా"—అని అడిగింది లత. మౌనంగా ఉండి పోయాడు సురేష్. అతడి బుజాల మీదుగా చేతులువేసి...నుదుటుని ముద్దు పెట్టుకుంది లత. ఆమెను నెమ్మదిగా వదలించు కుంటు

"పద...బయటికి వెళ్దాం"అన్నాడు—సురేష్.

అతడు మామయ్యా గదిలోకి ప్రవేశించాడు. ఆయనేదో పుస్తకం చదువుతున్నాడు.

"మామయ్యా !"

సురేష్ గొంతు వినడంతో జారిన కళ్ళజోడుని పైకెత్తికొని.

"రా బాబూ" అన్నారు.

"మామయ్యా! మీకా కొక విషయం చెప్పడానికి సంతోషిస్తున్నాను....."అన్నాడు సురేష్ ఎంతో సంతోషాన్ని ఆపుకున్న గొంతుకతో.

"నాకు సంతోషం కలిగించేదేముంటుంది?! చెప్పు..." అన్నారు నిర్లిప్తంగా.

"చూడండి మామయ్యా! లత మామూలుగా బ్రతికే సూచనలు కనపడు తున్నాయి...."

"బాబూ . . .!" సంతోషంతో ఆయనకంఠం వణికింది. (ఇంకా వుంది)

# జీవితమా-నటనా

## ఆనందమోహన్

"నిజం మామయ్యా, నాకు క్రిందటి వారమే ఆ సూచనలు కనబడ్డాయి. కాని కొన్ని రోజులాగితే మంచిదని ఈ వారందాకా ఆగాను. అది ఈ రోజు స్పష్టంగా కనపడు తున్నది. అందుకే....యిప్పుడు వాకు తెలిసిన సీనియర్ డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్తున్నాను..."

ఆయన కుర్చీలోంచి లేచి సురేష్ చేతులు పట్టుకున్నారు.

". ... ... బాబూ!...ఎంత శుభవార్త చెప్పావు ! ...ఇదే గనుక నిజమైతే.. ."

"బావా!"లత పిలుపుతో ఆయన వాక్యం పూర్తి చేయలేదు.

సురేష్‌లేచి ఆయనతో ఏదో మాట్లాడి బయటకు వెళ్ళిపోయాడు.

హాస్పిటల్‌లోకి అడుగు పెడుతుంటే "ఎందుకు" అని అడిగింది లత.

"మాట్లాడక చెప్పిందల్లా చేయి" అన్నాడు సురేష్.

లత బుద్ధిగా డాక్టరు చేత పరీక్ష చేయించుకుంది. ఫలితం సురేష్ వూహించింది నిజమయింది.

* * *

"నీ సలహా సమస్యయింది"— సురేష్ అన్నాడు.

"ఏమిటి?" మను అన్నాడు ఆశ్చర్యంగా.

"లతకు జబ్బు నయమయింది. ఇకామె మామూలుగా జీవించగలదు." కుర్చీలో కూర్చుని తలపట్టుకున్నాడు సురేష్.

"నిజమే !" అతని నోట్లో సిగరెట్ జారింది.

"నిజం మనూ! ఇప్పుడు నాకేం చేయాలో తోచటంలేదు. " చూపుడు వేలితో బల్లకొనప్ప రాస్తూ అన్నాడు.

"ఏమిటి నువ్వంటున్నది?" మను కనుబొమలు ముడుచుకున్నాంఖ.

"అవునురా . లత ఆరోగ్యంలో మార్పు వచ్చింది. బహుశా అది ఆనందంగా ఉండటం వలన వచ్చింది. ఏది ఏమయినా ఇకామె ఆరోగ్యకరమైన స్త్రీ. కలకాలం బ్రతుకుతుంది." కాసేపు ఆగిపోయాడు సురేష్. తిరిగి, " ఇప్పుడు కాకపోయినా కొన్నాళ్ళకయినా నన్ను పెండ్లి చేసికోమని అడుగుతుంది. నేనేమని సమాధానం చెప్పగలను? ఆమె ప్రేమనుండి నేనే విధంగా విముక్తుడనవుతాను? ఆ సంకెళ్ళనుండి నన్ను నేనెలా విడిపించుకోగలను? ఆ నాడూ నువ్వే సలహా యిచ్చావు. . . ఈ రోజూ నీవే యివ్వాలి.." ఆగి పోయాడు సురేష్. ఎన్నడూ లేనంత దిగులు అతనిలో నిండింది. వూహ తెలిసినప్పటినుండి అతడి

(గత సంచిక తరువాయి)

కింత, సమస్య ఎదురు కాలేదు. బహుశా ఆ దిగులు చాలా రోజులనుంచి ఉన్నట్లుంది!

—అన్నీ అతనిలో చూశాడు మను.

"నీలో వున్న బేలతనమే అది! ఏదయినా సంతోషము కలిగితే యిట్టే ఉప్పొంగి పోతావు. ఏదయినా దుఃఖం వస్తే యిట్టే నీర్సపడి పోతావు. అదే. ..అదే . . పనికి రాదు. జీవితంలో నువ్వు నడవటానికి అదే మాత్రం తోడ్పడదు. ముందు నీవు సంతోషంగా వుండు. ఏదో దారి ఉండకపోదు. నెమ్మదిగా అన్నాడు మను.

"కాదు మనూ! నీవేమైనా చెప్పు. ఇది నాకు పెద్ద దిగులై కూర్చుంది. నిన్ను ప్రార్థిస్తున్నాను ఈ వూబిలోనుంచి నన్ను బయటకు లాగు."

"అరే!? యూ ఫూల్! నేను చెప్పేదేమిటి? నువ్వు ముందా దిగులులోంచి బయటకు రా. " చిరాగ్గా మందలిస్తూ అన్నాడు మను.

సురేష్ వుస్సూరుమంటూ కుర్చీలో జారగిలపడ్డాడు.

మను ఆలోచిస్తూ సిగరెట్లు ఏకధాటిగా తాగుతున్నాడు. చాలా సేపు యిద్దరూ మవునంగా వుండిపోయారు.

"నాకొకటి తడుతున్నది." సురేష్ వంక చూస్తూ అన్నాడు, మను.

"ఏమిటి? " ఆత్రంగా అడిగాడు సురేష్.

"తిరిగి నీవు నటించాల్సి ఉంది"— సందేహంగా అన్నాడు మను.

"తిరిగి నేనా. . . ఇంక నాకు నటించే శక్తి. . . వోపికా లేవు. నాకేమి బాధలేకుండా. . . ఆ బంధం నుండి విముక్తుడనయ్యే సలహా యివ్వు"—బాధగా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చుకున్నాడు సురేష్.

"లేదు ... సురేష్. . ఇంకొక మార్గం లేదు. నీవు ప్రేమించిన మా చెల్లిని వివాహం చేసుకోవాలంటే నేను చెప్పే సలహా పాటించు"—నీరసంగా కూర్చుండిపోయాడు సురేష్.

"చెప్తా విను సురేష్, నీవు లతనుండి వేరు కావాలంటే, ఆమెకు నీ మీద అసహ్యం కలగాలి. అంటె నీవు చెడుగా ప్రవర్తించాలి. దీనివలన ఆమెకు సడన్‌గా షాక్ కూడ తగలదు.

చూడు సురేష్... "ఈ ప్రపంచంలో మంచివాడివని అనిపించుకోవడం ఎంత కష్టమో, చెడ్డవాడివనిపించుకోవడం అంత తేలిక ." ఆగి సురేష్‌వంక చూశాడు మను. అతడు ఎటో శూన్యంలోనికి చూస్తున్నాడు సర్వం కోల్పోయిన మనిషిలాగ.

'చూడ్రా. . సంతోషంగా కలతలేని మనసుతో జీవించే జీవితం బ్రతుకు కాదు. ఒక లెక్క మనం చేశామంటే దానికి వెంటనే సమాధానం వస్తే అప్పటికి బాగానే వుంటుంది. ఆ సంతోషం వేరు. అదే లెక్కకు ఆన్సర్ అపుడు రాక, దాని ఆన్సర్ కోసం ట్రై చేసి చేసి చేయగా వచ్చిందనుకో. . అప్పటి ఆనందం వేరు. అదీగాక ఆ లెక్క జీవితంలో ఎపుడు చేయమన్నా చేయగల అనుభవాన్ని కలిగి ఉంటావు. జీవితం అంతా . . ఎగుడు, దిగుడు లేకుండా సాగిపోతె అందులో తీపిలేదు. అనుభవం పొందలేవు. యిపుడు కష్టాలు వస్తేనే, తిరిగి అవి రాకుండా ముందుచూపులో భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోగలవ్. నాకా అదృష్టం లేదు. అందుకే నిన్ను అభినందిస్తున్నాను." అతని భుజంమీద చరిచాడు మను. మనూ కుదింపుకు ఉలిక్కి పడ్డ సురేష్ అతనివైపు చూశాడు.

"ఇంతకీ నేనేం చేయాలి"—సురేష్.

"నీవు తాగుబోతువయినట్లు, పేకాట నీకు అలవాటున్నట్లు, ఎవర్తినో వెంటబెట్టుకుని తిరుగుతున్నట్లు, తరుచూ. . వేశ్యల దగ్గరకు వెళ్తున్నట్లు కథలు సృష్టించాలి"— సురేష్‌లో చలనం లేదు

"ఎలా" అదో రకంగా అన్నాడు సురేష్.

"చెప్తా"— కుర్చీలో కూర్చున్నాడు మనూ.

* * *

"లతా"— హాల్లోంచి కేకేశాడు సురేష్. బావ కేక వినగానే చెంగున మంచం మీదనుండి కిందకు గెంతింది లత. లేడి పిల్లలాగా పరిగెత్తుకుంటూ వచ్చింది. అతన్ని ఏదో ఏదో చేయాలని ఉత్సాహంగా వచ్చిన లత, సురేష్ ప్రక్కన ఎవరో ఉండడంతో టక్కున ఆగి పోయి తల దించుకుంది.

"రా. . . లతా. . . నా ప్రియ స్నేహితుడు మను చిరునవ్వుతో అన్నాడు సురేష్. తలెత్తి అతనివంక చూసి పలకరింపుగా నవ్వి తల దించుకుంది లత.

"రా. లతా. . కూర్చో"— సురేష్ అనడంతో గత్యంతరంలేక కూర్చుంది లత. మను ఆమెవంక చూశాడు.

"మనూ నా చిన్నప్పటి నుండి ఫ్రెండ్. అతడు నాకెంతో. . నీకూ అంతే. సిగ్గుపడవలసిన పనిలేదు సరదాగా మాట్లాడుతాడు. మాట్లాడు."— కుర్చీలో వెనక్కి వాలాడు సురేష్. కాసేపు మవునంగా వుండిపోయారు ముగ్గురు.

"సురేష్. . మీ గురించి చెప్తుంటే. . ఏమో అనుకున్నాను. రియల్లీ యూ ఆర్ ఏ బ్యూటీ"— చిన్నగా అన్నాడు మనూ. సమాధానం యివ్వలేదు లత

"అందంగా ఉన్నారని అన్నానని కోపం తెచ్చుకోవాకండి. అందాన్ని ఆరాధించే హృదయం, ఏ అందమయిన వస్తువును చూచినా ఇట్టే హృదయంలో నాటుకు పోతుంది. చిత్రలేఖనం చేస్తాను. అందంగా ఉన్న ప్రతి దృశ్యాన్ని వేసే దాక నాకు నిద్ర పట్టదు" —అన్నాడు మనూ. తలెత్తి అతడి వైపు సూటిగా చూసింది లత. ముఖం స్వచ్ఛంగా, నిజాయితీగా కనపడింది. ఆ క్షణంలోనే అతడంటే ఆమెకు ఒక సదభిప్రాయం ఏర్పడింది.

"కవిత్వం కూడా వ్రాస్తారా"— నవ్వుతూ అంది లత.

'చంపావ్ పో. . .అదే ఆర్ట్సువాడికుంటే వాడికి, నాకు అసలు స్నేహమే ఉండేది కాదు''— రెండు అరచేతులతో క్లాప్ కొట్టి నవ్వుతూ అన్నాడు సురేష్.

''ఏరా. . . కవిత్వంలో ఉన్న హాయి, ఏకాగ్రత... ఇంకో దాంట్లో లేదు.''—దృఢంగా అన్నాడు మనూ.

''కాదనను''— చిన్నగా నవ్వింది లత

''థాంక్స్ ... మీరయినా నాతో ఏకీభవించినందుకు''— మనూ ఆమెవైపు ప్రేమ పూరితమయిన కనులతో చూశాడు.

''పోరా. . ఆపరేషన్ చేయడంలో ఉన్నంత ఏకాగ్రత ఇంకోదాంట్లో ఉండదు''— వారిని అల్లరి పెట్టాలని అన్నాడు సురేష్.

''అఫ్‌కోర్స్, కావచ్చు. . వారి వారి టేస్ట్‌నిబట్టి ఉంటుంది'' అన్నా మనూ. . .తిరిగి .. లత వైపు చూసి

''మీకు సంగీతం వచ్చా''— అని అడిగాడు.

''రాదు. . నేర్చుకోడానికి అవకాశం లేక పోయింది'' అంది లత.

''మీరేమి అనుకోనంటే ఒక మాట చెప్తా''— సందేహంగా అన్నాడు మనూ.

''ఫరవాలేదు చెప్పండి''— లత.

''నా ఉద్దేశ్యంలో. . . సంగీతం రాని స్త్రీ. . తీగ తెగిన వీణ ఒక్కటేనని'' ఏమనుకుంటుందోనని అనుమానంగా చూశాడు మనూ. కానీ లతలో ఏ మార్పు లేదు

''నేనొకటి అడగనా''—లత మనూవైపు చూసింది

''అడగండి''— మను.

''అడుగబోయే ముందు ఒక షరతు. మనసులో మాట సూటిగా చెప్పాలి''— ఆతడి కళ్లలోకి సూటిగా చూసింది లత.

''బాగుంది . విషయం చెప్పకుండా. షరతులు ఎందుకు. . '' అతడి ముఖంలో నవ్వు వచ్చినప్పటి నుండి వుంది.

''స్త్రీ గురించి మీ అభిప్రాయం''— లత.

''చిక్కు ప్రశ్నే వేశారు .అడిగింది ఒక స్త్రీ కాబట్టి చెప్తున్నాను. అసలు స్త్రీ మనసులను ఆడించడానికి దేవుడు సృష్టించిన ఆకర్షణ అని నా అభిప్రాయం. మీకో కథ చెప్తా వినండి.

పూర్వం ఒక జడ్జి వుండేవాడు. ఎంత కేసు నయినా. . అవలీలగా తీర్పే బుద్ధి అతనిది. ఒక రోజు అతని దగ్గరకి ఎన్నో రాత్రింపగళ్ళు కష్టపడి తయారు చేసుకొచ్చిన ఒక కేసుని తీసుకొచ్చాడు ఒక ప్లీడర్. ఆ కేసుసంతా చదివిన జడ్జి. .నాలుకవప్పరించి. .

''ఇదంతా నేను నమ్మనయ్యా! ఎందుకో తెలుసా. . ఈ కేసులో ఎక్కడా ఒక్క స్త్రీ కూడా తగుల లేదు. మళ్లీ జాగ్రత్తగా చేసి చూడు. ఎక్కడో అక్కడ స్త్రీ తగలక మానదు'' అన్నాడు.

''అంటే. . నీ వుద్దేశ్యం''— సురేష్.

''అంటే. . . కలహాలకి, నిర్మలమయిన మనసుని కల్మషం చేయడానికి. . ఒకటని ఏమిటి రేగిన ప్రతి సంఘర్షణ వెనకాల ఒక స్త్రీ ఉంటుందని''

''భలే. . . అది నమ్మశక్యం కావడం లేదు''— సురేష్ లేచి నుంచున్నాడు.

''ఎక్కడికి''— మను ప్రశ్న.

''చెప్పకూడదు''— నవ్వాడు సురేష్.

''చూశారా లతగారు. . వీడెప్పుడూ యింతే. స్నేహానికి విలువ యివ్వడు''— నవ్వాడు మను, లత వైపుచూసి.

''ఎక్కడికి బావా''—లత సురేష్ వైపు చూసింది

''చెప్పకూడదు, కానీ చెప్పమంటే చెప్తా''— నవ్వాడు సురేష్.

''చెప్పు. .''— దృఢంగా అంది లత.

రెండు వేళ్లు చూపించి నవ్వుతూ చకచకా లోపలికి వెళ్లి పోయాడు సురేష్. గట్టిగా నవ్వాడు మను. నవ్వును ఆపుకుంది లత. కాసేపు యిద్దరు మౌనంగా ఉండిపోయారు.

''చూడండి లత. . వివాహం పై మీ అభిప్రాయం ఏమిటి''— లత వైపు చూశాడు మనూ. కాసేపు మౌనంగా ఉండి పోయిన లత.

''సారీ. . . చెప్పలేను. . కానీ ఒక్కటి మాత్రం నిజం. దాంపత్యంలో సుఖం లేక పోతే జీవితమంతా నరకమని స్పష్టంగా చెప్పగలను''—

'అవునా, మరి మీరు ఆ దాంపత్యాన్ని కోరుకుంటున్నారే''— మను.

''మనూగారు— ఏమిటి మీరంటున్నది'' — కోపంగా కళ్ళు పెద్దవి చేసి, అర్థం కాక అతని వైపు చూసింది లత. చిన్నగా నవ్వాడు మను.

''చూడండి లతా, నిజం ఎప్పుడూ చేదే. పైగా అది నిప్పులాంటిది. అది తెలియగానే ఆ వేడికి మనసులో సంఘర్షణ రగలడం తథ్యం.

మీ జీవితం గురించి నాకు అనవసరం. నిజమే! కానీ మీ అమాయకమయిన ముఖం చూసిన తరువాత, వివాహం అనంతరం మీ భవిష్యత్ నాకళ్ల ముందర కదులు తుంటే నేను మీకు ఏమీ చెప్పకుండా ఉంటే , మీకు ఏదో ద్రోహం చేస్తున్న వాడిలా ఫీల్ అవుతున్నాను.

లతగారు, సురేష్ గురించి నాకు తప్ప పూర్తిగా



35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య వాస్త్రప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, ... తో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రా పూ స్ క్లి ని క్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

SUVARNA

తెలుగు - ఆంగ్ల భాషాబోధిని

3 నెలలలో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషు చదువనూ, వ్రాయనూ, మాట్లాడనూ అతిసులభంగా నేర్చుకొనవచ్చును. వెల రు. 7—00. తెలుగు—హిందీ బోధిని రు. 4—50. ప్రాచీన కొక్కోకము (బొమ్మలతో) రు 4—00. కుట్టుపని స్వబోధిని (పటములతో) రు. 5—00. 200 వర్తక రహస్యములు: సెంటు, సోపు, హేర్ ఆయిల్, సిరా, పౌడరు, అగరు వత్తులు, సాంబ్రాణి, మైనపు వత్తులు, పళ్లపొడి, స్నో వగైరా చేయువిధానము రు 6—00.

KASTURI AGENCY (P),
34, P. K. G. St., 1st Lane, Madra-1.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమముగాకాక పోయిన బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

# జీవితమూ — నటనా

ఎవరికీ తెలియదు. ఆఖరికి మీకు, అతని జన్మకు కారకులయిన తల్లి తండ్రులకు కూడ. అతడువెలాంటి వాడయినా, అతడి మీద ఉన్న నాస్నేహం చెక్కు చెదరదు. కారణం అతని మీద నాకు ఉన్న జాలి, సానుభూతే. అయితే ఎవరికీ అర్థం గాని అతనినీ అతని అంతరంగాలలో యింతకాలం అజ్ఞాతవాసం చేస్తున్న రహస్యాలను ఈ రోజు మీకు తెలపాల్సి వచ్చింది చెప్తా వినండి.

సురేష్ మొదట చాలా బుద్ధిమంతుడే... కానీ అమాయకమయిన అతని హృదయంలో జ్యోతి వెలిగింది. జ్యోతి కాదు. జ్యోతి అనే అమ్మాయి. నాతో మొదట అతడా విషయం చెప్పగానే నేను మందలించాను. వినిపించుకోలేదు. అఫ్‌కోర్స్. నాకు కూడా అతన్నాపాలని ఆ రోజుల్లో లేదు. పూరకున్నాను కొన్ని నెలలు వాళ్ళిద్దరూ బాగానే గడిపారు అప్పటికి తెలుసుకున్నాడు సురేష్, జ్యోతి అసలు రూపం! ఆమె మామూలు స్త్రీ కాదు. ప్రపంచంలోని సుఖాలన్నీ అనుభవించాలని కోరిక కలిగిన స్త్రీయే తను. బహుశా అలా అని కంకణం కట్టుకున్నదేమో! ఆమె నిర్ణయానికి బలై పోయిన సామాన్య వ్యక్తి సురేష్. అప్పటినుండి సురేష్ పెల్ఫ్‌గా వుండటం ప్రారంభించాడు ఆ తర్వాత సిగరెట్టు కలవాటు పడ్డాడు ఆ తరువాత. . . వోహ! ఇక చెప్పనవసరం లేదు. కావాలని చేయరాని అలవాట్లన్నీ చేసుకున్నాడు.

ఇప్పుడు తను బయటకు సాదా మనిషే. కానీ వాడికి చాలా దురలవాట్లున్నాయి. ఈ మధ్యే రహస్యం కూడా బయటపడింది.. లతడి లివర్ దెబ్బ తినింది!

"చూడండి లతా! ఇది మీ జాగ్రత్త కోసం చెప్పాను. ఆ తర్వాత మీ యిష్టం" ప్రెమ్ చూసుకున్నాడు. లత వైపు తిరిగి,

"వస్తా లతగారూ. నాకు పనుంది. "

ఇక అక్కడుండడం యిష్టం లేక గబగబ వెళ్ళిపోయాడు మను.

కూర్చుండి పోయింది లత కనురెప్ప వేయటం లేదు. గాలి కూడా లేదేమో! ప్రకృతి స్తంభించి పోయి నట్టుంది.

లత మనసు మొద్దుబారి పోయింది. ఆలోచించటంలేదు. మనసు శూన్యమయింది. కళ్లల్లో జీవం పోయి, ఏ భావంలేని నిర్లిప్తాన్ని తెలియచేస్తున్నాయి.

"లతా!" ఎంత పిలిచినా కదలని లతను కుదుపుతూ పిలిచాడు సురేష్.

తలెత్తి అతని కళ్లల్లోకి చూసింది. అతడి వైపు పరీక్షగా చూసింది. నిజమే. అంత పరీక్షగా సురేష్‌ను తనెప్పుడూ చూడలేదు కళ్ళు లోపలకు పీక్కుపోయినాయి. ఆ కళ్లల్లో ఏదో సంఘర్షణ కొట్టొచ్చినట్టు కనపడుతున్నది. ముఖంలో యిదివరకటి ఆకర్షణ లేదు ఏదో రకంగా వున్నాడు. తన కళ్ళకు క్రొత్తగా వున్నాడు.

"ఏయ్ లతా! ఏమిటలా వున్నావ్?" సురేష్.

"ఏమీ లేదు. . ." మామూలుగా అవడానికి ప్రయత్నించింది లత.

"ఏడీ?. . మను ఏడి?" కంగారుగా అన్నాడు సురేష్.

"వెళ్ళిపోయాడు." నిర్లిప్తంగా అంది.

"నీకేమిటి? ఏమయినా పిచ్చా? ఒకసారి సంతోషంగా వుంటావు. ఒకసారి దుఃఖంగా వుంటావు.. చెప్పు!. . . ఆపరేషన్ చేస్తాను. ." నవ్వుతూ అన్నాడు సురేష్.

"పిచ్చే!. . . పిచ్చి, పిచ్చి. . వూహాలల్లుకొని జీవించడం కూడా పిచ్చితనమే కదా." ఎటో చూస్తూ అనింది లత.

"సరేగానీ, పద పోదాం." సురేష్.

"ఎక్కడికి"

"సినిమాకి"

"నేను రాను బావా! తలనొప్పిగా వుంది." అక్కడినుండి లేచి, వడివడిగా లోపలకు వెళ్లి పోయింది.

అక్కడే కూచుండి పోయిన సురేష్ లత వెళ్లిన వైపే చూస్తుండి పోయాడు. క్రమంగా అతని పెదవుల పై నవ్వు పుట్టింది. ముసిముసిగా నవ్వు ... అక్కడినుండి వెళ్ళిపోయాడు

* * *

"సురేష్! ఏమిటది?" ఆశ్చర్యంగా అన్నాడు మను.

బరువుగా వాలుతున్న రెప్పల్ని బలవంతంగా పైకెత్తుతూ మను వైపు చూశాడు సురేష్. మత్తుగా నవ్వాడు.

"ఓ. మనూ! కమా. న్. . కమాన్ లెటస్ ఎంజాయ్" మాటలు ముద్దగా వస్తున్నాయి.

ఎదురుగా వున్న బాటిల్సు, గ్లాసులు, చిందరవందరగా పడివున్న సిగరెట్ ప్యాకెట్స్ చెప్తున్నాయి అతను చేసే పనేమిటో.

"సురేష్. . . నీవు. నీవు. ." ఆశ్చర్యంగా, సందేహంగా ఆగి పోయాడు మను.

"యస్ ఫ్రెండ్. ఐయామ్. డ్రి. .ంకింగ్ నేను. . తాగుతున్నాను" మాటలు తడబడ్డాయి.

విసురుగా అతని దగ్గరకొచ్చి అతని ముందున్న సీసాని ఒక మూలకు విసిరి పారేశాడు.

"మనూ!" కోపాన్నిఅదిమిపెడుతూ అన్నాడు సురేష్.

"యూ ఫూల్. ఏమిటి నీవు చేస్తున్న పని? ఎందుకింత నీచస్థితికి దిగజారావు. ? ' ' కారణం. చెప్పరా చెప్పు." అతని భుజాలు కుదుపుతూ కోపంగా అడిగాడు మను.

ఆ గొంతుకలో అంతర్గతంగా ఉన్న అనురాగానికి చలించిపోయాడు సురేష్. చిన్న పిల్లవాడిలా అతని చేతిలో ముఖాన్ని కప్పుకుని ఏడ్చాడు.

మను అతని స్థితికి జాలిపడ్డాడు.

"మనూ . . . . లత . . . నన్ను . . ప్రేమిస్తోంది . . . ఆరాధిస్తోంది . . . ఆమెనుండి . . నేను . . . నేను వేరుకావాలని . . వేసిన నాటకం . . . ఆమె పవిత్రమైన ప్రేమముందు . . . చిత్తయింది . . . మనం . . వోడిపోయాము. నేను త్రాగుబోతునని తెలిసి కూడా . . తను . . . నన్ను ప్రేమిస్తోంది . . ." ఇక మాటలు రాక ఆగిపోయాడు సురేష్.

అంతా విన్న మను ఆశ్చర్యపోయాడు. కథ అడ్డం తిరిగింది! తను సలహా తనకే సమస్య అయి కూర్చుంది. ఇప్పుడేమిటి చేయడం ?!.. ఆలోచనలో పడిపోయాడు. ఎంతసేపాలోచిం

ండో తల తిప్పి సురేష్ వంక చూసాడు. సురేష్ ళ్ళు తెలియక కుర్చీలో నిద్రపోతున్నాడు. సురే ని చూడగానే మను మనసులో అతని గురించి లోచనలు మొదలయినాయి. అన్నింటికన్నా అతడు నకు పెద్ద సమస్యయి కూర్చున్నాడు. ఈ మధ్య తను త్రాగుతున్నట్లు, పేకాడుతూ క్లబ్బుల్లో జుల్లా కూర్చుంటున్నట్లు, డబ్బునిష్టం వచ్చి ట్లు ఖర్చుపెడుతున్నట్లు . . — ఎన్నెన్నో న్నాడు. ఇన్ని రోజులూ ఎందుకో అర్థంకాలేదు ప్పుడర్థం అయింది.

కుర్చీలో ఇష్టం వచ్చినట్లు పడివున్న సురేష్ రీరాన్ని మంచంమీద పడేసాడు, మను. సురేష్ ముఖం వంక పరీక్షగా . . . చూస్తుండి పోయాడు.

* * *

"ఆగు !"

గుమ్మం దగ్గరే ఆగిపోవలసి వచ్చింది సురేష్. దురుగుండా గదిలో గంభీరంగా నిలబడి ఉంది త. తలెత్తి ఆమె వంక చూశాడు. దివ్య తేజస్సుతో వెలిగిపోతున్నఆమెమూర్తిని చూడలేకపోయాడుసురేష్.

"బావా ! అడిగేదానికి సమాధానం యివ్వ గలుగుతేనే రా . . ." ఆమె గొంతుకలో ఏదో తీవి.

ఆమె వంక చూసాడు. ఎంతో కోపం వచ్చింది. ఏదో ఏదో అనేద్దామనుకున్నాడు. కాని ఆమె కళ్లల్లో కళ్ళు కలసిన మరుక్షణం అవన్నీ ఎక్క డికో ఎగిరిపోయినాయి.

"అడుగు." అన్నాడు మెల్లగా.

"పెళ్లి . . . మన పెళ్లి. ఎప్పుడు ?" ఒక్కొక్క మాటను వత్తి పలికింది లత.

కొంచెం ఉలికిపడ్డాడు సురేష్.

"ఏం దేవిగారికి ఈ మధ్య ధ్యాస పెండ్లి మీదకు పోతున్నది ? !" — నవ్వబోయాడు.

"ఆపు బావా ! నీ సంగతి నాకు తెలుసు. నీ కథ నాకు తెలుసు. నీవెట్లాంటివాడివో, ఎలా చెడి పోతున్నావో . . . నీ ఆరోగ్యం ఎంత మాత్రంలో ఉందో నాకు తెలుసు.

నన్ను ప్రేమించిన నిన్ను నేను అన్యాయం చేయను. నిన్ను పెండ్లి చేసికొని తీరుతాను. నిన్ను మామూలు మనిషిగా చేస్తాను." ఆమె ప్రతి పలుకు ఒక్కొక్క శూలమై అతడి గుం డెల్లో గుచ్చుకుంది.

కాసే మవునంగా ఉండిపోయారిద్దరూ.

"నీ పిచ్చిగాని, త్రాగుబోతును పుట్టించిన ఆ దేవుడు కూడా బాగుచేయలేడు". విరక్తిగా నవ్వాడు సురేష్.

"అది నీ పిచ్చి బావా ! అది ఆధారంలేనివూహ. కాదు. నిన్ను నేను బాగు చేయగలను. నాకావిశ్వా సం ఉంది. చెప్పు . . ఎప్పుడు మన వివాహం?"

ఇరకాటంలో పడ్డాడు సురేష్.

"ఏమిటి బావా ఆలోచిస్తున్నావ్ ? . . . చెప్పు . . . నీ మనసులో బాదేమిటో నాకుచెప్పు" — అతనికి దగ్గరగా వచ్చింది లత.

ప్రశ్నడిగింది. జవాబు చెప్తే ? . . . తన సమస్య తీరుతుంది. ఎంతో చెప్పేద్దామని ఉంది. బలవంతాన ధైర్యాన్ని, చెప్పవలసిన మాటల్ని కూడ బెట్టుకున్నాడు. గొంతుకు ఎండింది. చిన్న దగ్గుతో గొంతుకును సరిచేసుకున్నాడు. విషయం చెప్ప

## జీవితమూ — నటనా

బోయాడు. . . తలెత్తాడు . . . ఆమె ముఖం చూసాక . . అతడు కూడగట్టుకున్న ధైర్యం, ఆలోచనలు . . . అన్నీ కాగడా పెట్టి వెతికినా కనపడడంలేదు. ఏమిటి తన బలహీనత.

"బావా . . నీకు ఒకటే మాట చెప్తున్నాను. ఈ రోజు రాత్రిలోపల విషయం చెప్పకపోతే. నేనే నీ విషయం, నా విషయం నాన్నతోమాట్లాడు తాను"— విసురుగ్గా అక్కడినుండి వెళ్లిపోయింది లత. అక్కడే జీవం లేనట్లు నిలబడిపోయిన సురేష్, నెమ్మదిగా బయటికి కదిలాడు. టైమ్ చూసుకున్నాడు. ఆరున్నర అయింది. సాయంత్రం అవడం మూలాన మసక మసకగా ఉంది. రాత్రంతా రాకపోతే మామయ్యతో చెప్తుందా ! అతడికి మదిలో భయమేసింది. అతడి కాళ్ళు అలవాటు ప్రకారం బార్ వైపు నడిచాయి.

బార్‌లోంచి బయటకు వచ్చిన సురేష్ టైమ్ చూసుకున్నాడు. ఎనిమిదిన్నర అయింది. అతడు మనూ యింటి వైపు నడక సాగించాడు.

"తను లేదా. . . ." — తూలుతూ వచ్చి కూర్చున్న సురేష్ వంక అసహనంగా నిర్లిప్తంగా చూసాడు మను. తనచెల్లినిగురించి అడగడంతో.

"లేదు" —అన్నాడు.

"ఎక్క...డికెళ్ళింది" — సురేష్

"ఏమో" —మను.

"నీ చెల్లితో మాట్లాడాలి" —సురేష్.

"ఏ విషయం.."— మను కిటికీవైపు ముఖం త్రిప్పుకుని ఉన్నాడు.

"ఏ విషయం..."— వ్యంగ్యంగా నవ్వి...."ఏ విష యం మా యిద్దరి మధ్య ఉంటుంది..." — అన్నాడు సురేష్.

"క్షమించు సురేష్. ఇక ఆమె నీతో మాట్లా




"గురూ నువ్వు ప్రేమించి పెళ్లిచేసు కున్నావుటగదా ?!"

"అవునోయ్ రాధని ప్రేమించి లలితని పెళ్లిచేసుకున్నా—"

డదు" —అతడు నించున్న తీరులో ఏ మార్పు లేదు. అందువలన అతడిమొఖంలో బావాలనుచూడ లేక పోయాడు సురేష్.

"ఏ..." —కనుబొమ్మలు ఎగరేసాడు సురేష్.

"నిన్ను మర్చి పోడానికి తను ప్రయత్నిస్తోంది."

"మ....నూ"కోపంగా కుర్చీలోంచి లేచాడుసురేష్

"యస్ బ్రదర్....ఉన్న విషయం చెప్తున్నాను. నీవు త్రాగుబోతువని తెలిసింది. అప్పటినుండి నీ మీద అభిమానం ఆమెకు సడలింది. అందుకే నిన్ను కలవడం మానింది. ఇప్పుడు నీతో మాట్లా డడం మానేసింది. అందుకే.... నాతో చెప్పింది. నీవు వచ్చినా....తను యింట్లో లేనట్లు చెప్పమని. యింట్లోనే వుంది కావలిస్తే వెళ్ళి అడుగు." — కుర్చీలో కూర్చున్నాడు.

"అక్కర్లా.... కేవలం తాగుతున్నానని నన్ను ప్రేమించడం మానిన ఆ స్త్రీ సహచర్యం జీవితంలో యింత త్వరగా తప్పిపోయినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. గుడ్ బై " —విసురుగా అక్కడి నుండి బయటకు వచ్చాడు. అనడానికి అని వచ్చాడు గాని తన జీవితం ఏ స్థితికి దిగజారింది ఆలోచిస్తే గాని అతనికి తెలియదు. నెమ్మదిగా ఎటో నడు స్తున్నాడు. ఎటో తనకి తెలియదు. తన జీవితంలో ఎంత చనువుగా దగ్గరగా వచ్చిన మను కూడతనని అన్యాయం చేసాడు. మనూ, మనూ చెల్లెలు ఒకరి తరువాత ఒకరు కళ్ళముందు కదలసాగారు. వెలుగు నీడలు, వెలుగులో మను, నీడలో ప్రియురాలు. సర్వంకోల్పోయిన మనిషిలాగ నీరసంగా నడుస్తు న్నాడు సురేష్. ఎంతోసేపు నడిచాడు. గమనం తెలియని ఆదర్శంలాగ, స్వేచ్ఛగా తేలుతున్న మబ్బు లాగ, పిచ్చెక్కిన కుక్కలాగ, ఎంతోసేపు —, ఎంత సేపు..... చాలా సేపు నడిచాడు. అ డు చూసు కున్నాడు. తనేటు వచ్చింది. లత యింటికివచ్చాడు. మనిషి పూర్తిగా తూలుతున్నా . గేటు తెరుచు కొని లోపలికి ప్రవేశించాడు. వె ం జారుతోంది. ఆ వెలుతురులో వరండాలో ఎవ రో కూర్చున్నట్లు చూడగలిగాడు సురేష్. నెమ్మ గా తూలుకుంటూ మెట్లెక్కసాగాడు. పడిపోతాడా ! అన్నట్లు నడుస్తు న్నాడు. అతడికోసమే ఎదురు చూస్తున్న లత అతనిని చూడగానే లేచింది. మెట్లెక్కుతూ వస్తున్న అతని వైపు పరీక్షగా చూసింది లత. అతడి పరిస్థితిని అర్థం చేసుకుంది లత.

మెట్టెక్కబోయి తూలాడు సురేష్. గబగబా ముందుకు స అతడు పడిపోకుండా చటుక్కున పట్టుకుంది త విసురుకు ఆమె గుండెలమీద పడ్డాడు సు . అలాగే ఆమెకు కరుచుకుపోయాడు సురేష్. అతడితలని తనగుండెలలోదూర్చుకుంది లత.

"నిన్ను.......నిన్ను........పెళ్ళి ......చేసు కుంటా........లత.............నన్ను...వదలకు....... ప్లీజు..........యూ........డోన్ట్ ....లీవ్....మి" — చిన్నగా గొణిగాడు సురేష్. ఎంతోజాలిగా ఆర్ద్రతగా వుంది అతని కంఠం.

"కాదన్నానా.......బావా...... ఎపుడయినా.. నేను ఎదురు చూసే క్షణం కూడా యిదే"నంటూ అతడి చుట్టు తన చేతులను చుట్టేసింది లత. ●